క్లుప్తంగా

టీఎస్‌పీఈఏ కమిటీ ఎన్నిక


కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

మణుగూరు రూరల్‌: తెలంగాణ స్టేట్‌ పవర్‌ ఇంజనీర్స్‌ అసోసియేషన్‌ (టీఎస్‌పీఈఏ) బీటీపీఎస్‌ బ్రాంచ్‌ నూతన కమిటీని హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ నూతన కార్యదర్శిగా ఏడీఈ ఎస్‌.శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కార్యదర్శులుగా సి.వెంకటకృష్ణ, సీహెచ్‌.శ్రీకాంత్‌, కోశాధికారిగా ఎం.వెంకటేశన్‌లను ఎన్నుకున్నారు. బ్రాంచ్‌ కార్యదర్శిగా పనిచేసిన బి రవిప్రసాద్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్‌ కార్యదర్శిగా ఎంపిక చేశారు. కమిటీ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఏడీఈ బీవీఎన్‌ ఉదయ్‌ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా అసోసియేషన్‌ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పి.రత్నాకర్‌, పి.సదానందం, జెన్‌కో కమిటీ కార్యదర్శి ఎన్‌.సురేష్‌ పాల్గొన్నారు.

ఏఎస్పీ డివిజన్‌ కమిటీ రద్దు


మాట్లాడుతున్న సోయం కామరాజు

దుమ్ముగూడెం: ఆదివాసీ సంక్షేమ పరిషత్‌ భద్రాచలం డివిజన్‌ కమిటీని రద్దు చేస్తున్నట్టు ఆదివాసీ సంక్షేమ పరిషత్‌ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు శుక్రవారం తెలిపారు. మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు భద్రాచలం డివిజన్‌ కమిటీ రద్దు చేశామని, త్వరలోనే కొత్త కమిటీని ఎన్నుకుంటామన్నారు. అప్పటివరకు ఎవరైనా డివిజన్‌ అధ్యక్షుడిని, డివిజన్‌ కార్యదర్శిని అంటూ పత్రికా ప్రకటనలు ఇస్తే క్రిమినల్‌ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్‌ జాయింట్‌ సెక్రటరీ ఈసాల సురేష్‌, రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు పాల్గొన్నారు.

‘గోండ్వానా గర్జన’ను జయప్రదం చేయండి

భద్రాచలంటౌన్‌: హైదరాబాద్‌ ఇందిరా పార్కులో డిసెంబర్‌ 28, 29, 30 తేదీల్లో జరిగే గోండ్వానా గర్జన సదస్సును జయప్రదం చేయండని ఏవీఎస్పీ ఉభయ రాష్ట్ర కన్వీనర్‌ సొంది వీరయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని ఐటీడీఏ లీగల్‌ సెల్‌ ప్రాంగణంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భద్రాచలం ఏజెన్సీలో స్థానిక ఆదిమ జాతుల కోసం ఒక న్యాయ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. న్యాయకళాశాలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఎస్టీ, ఎస్సీ, బీసీ ఓబీసీలు విద్యా రంగంలో ముఖ్యంగా న్యాయ శాస్త్రంలో రాణించవచ్చన్నారు. పాయం సత్యనారాయణ, సీనియర్‌ అడ్వకేట్‌ పరిసిక సోమరాజు, కొర్సా కృష్ణార్జున రావు పాల్గొన్నారు.

‘పెదవాగు’ భూముల ఆక్రమణలపై ఫిర్యాదు


వినతిపత్రం అందజేస్తున్న రైతులు

అశ్వారావుపేటరూరల్‌: మండలంలోని గుమ్మడవల్లి వద్దగల పెదవాగు ప్రాజెక్టుకు చెందిన శిఖం భూములను కొంతమంది ఆక్రమించి పంటలు వేస్తున్నారని, వీటిని నిరోధించాలని ఆయకట్టు రైతులు తహసీల్దార్‌ కృష్ణప్రసాద్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ప్రాజెక్ట్‌ ఆనకట్టకు భారీగా గండ్లు పడిన నేపథ్యంలో పూర్తిస్థాయిలో నీటి మట్టం నిల్వ కావడం లేదని, ఇదే అదునుగా కొంతమంది ఖాళీగా ఉన్న శిఖం భూములను అక్రమిస్తున్నారని తెలిపారు. స్పందించిన తహసీల్దార్‌ శిఖం భూములను ఆక్రమిస్తే సహించేది లేదని, చర్యలు తీసుకుంటామన్నారు.

ఏజెన్సీ గౌడ్‌లను ఎస్టీలుగా నమోదు చేయాలి

అశ్వారావుపేటరూరల్‌: కుటుంబ సర్వేలో ఏజెన్సీలో నివసించే గౌడ్‌లను ఎస్టీలుగా నమోదు చేయాలని స్థానిక తహసీల్దార్‌ కృష్ణ ప్రసాద్‌కు గౌడ కులస్తులు శుక్రవారం వినతిపత్రం అందించారు. అనంతరం మండలంలోని తిరుమలకుంట గ్రామానికి చెందిన గౌడకులస్తులు మాట్లాడుతూ.. కుల గణన సర్వేలో గౌడ కులస్తులను షెడ్యూల్డ్‌ తెగలకు చెందిన వారిగా నమోదు చేయాలని కోరారు. సత్యనారాయణ, రామలక్ష్మయ్య, మల్లయ్య, రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మత్తుకు దూరంగా ఉండాలి

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్‌రహెమాన్‌ సూచించారు. మండలకేంద్రం అన్నపురెడ్డిపల్లిలోని గురుకుల కళాశాలలో శుక్రవారం మాదకద్రవ్యాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్‌ రాధాకృష్ణమూర్తి, ఎస్సై చంద్రశేఖర్‌ ఉన్నారు.

కబేళాల్లో మూగ ఆక్రందన..

యథేచ్ఛగా పశువుల అక్రమ రవాణా

- వ్యవసాయం, పాడికి అని చెప్పి కొనుగోలు
- పోలీసుల కన్నుగప్పి తెలివిగా స్మగ్లింగ్‌


పోలీసులు పట్టుకుని స్టేషన్‌లో ఉంచిన పశువులు (ఫైల్‌)

దుమ్ముగూడెం: మండలం నుంచి పెద్ద సంఖ్యలో పశువులు కబేళాలకు తరలిపోతున్నాయి. మండలంతో పాటు పొరుగున ఉన్న చత్తీస్‌గఢ్‌ రాష్ట్రం నుంచి వ్యాపారులు దళారులతో కలిసి వాహనాల్లో పశువులను యథేచ్ఛగా తరలించుకుపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఆవులు, దూడలు, ఎద్దులను వ్యవసాయం, పాడి అవసరాల కోసం కొనుగోలు చేస్తున్నట్లు రైతులను నమ్మించి స్మగ్లర్లు కొనుగోలు చేస్తున్నారు. ఇందులో ఆవులు, లేగ దూడల కొనుగోళ్లు అధికంగా జరుగుతున్నాయి. వ్యవసాయానికి పనికొచ్చే ఎద్దులను కూడా దళారులు రూ.5 వేల నుంచి రూ.15 వేల మధ్య చెల్లించి కొనుగోలు చేస్తున్నారు.

కొంతకాలం ఆపి మళ్లీ షురూ..

గ్రామాల్లో తక్కువ రేటుకు కొనుగోలు చేసి వాటిని పెద్ద వాహనాల్లో కుక్కేసి రవాణా చేస్తూ విక్రయిస్తున్నారు. ఇలా తరలించే సమయంలో పశువులు ఊపిరి ఆడక కొన్ని ప్రాణాలు సైతం కోల్పోతున్నాయి. అధికారులు నిఘా తీవ్రతరం చేసిన సందర్భాల్లో స్మగ్లర్లు కొంతకాలం వ్యాపారం నిలిపివేస్తున్నారు. అనంతరం యథాప్రకారం కబేళాలకు తరలిస్తున్నారు. ఆవు జాతి పశువులన్నింటి వధపై కఠినమైన ఆంక్షలున్నా గ్లింగ్‌ దందా కొనసాగడానికి అధికారులు పూర్తి స్థాయిలో నిఘా పెట్టకపోవడమే కారణాలుగా ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు పూర్తి స్థాయి నిఘా ఏర్పాటు చేసి పశువులను కబేళాలకు తరలకుండా చర్యలు తీసుకోవాలని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

తెలివి ప్రదర్శిస్తున్న స్మగ్లర్లు..!

స్మగ్లర్లు పశువుల రవాణాకు ఆటంకం ఏర్పడకుండా ఎస్కార్ట్‌గా కొంతమందిని ఏర్పాటు చేసుకుని వారు ముందు వెళ్తుంటే వెనుక కిలోమీటర్‌ దూరంలో పశువులు ఉన్న వాహనం వెళ్తుంటుంది. ముందు పోలీసుల తనిఖీ ఉంటే వెనుక ఉన్న వాహనాన్ని అప్రమత్తం చేస్తూ తప్పించుకుంటున్నారు. అదేవిధంగా భద్రాచలం మీదుగా పశువుల వాహనం వెళ్లే నిఘా పెట్టి పట్టుకుంటున్నారని తెలివిగా పశువులను రహదారి గుండా నడిపించుకుంటూ తీసుకెళ్లి గోదావరి తీరం గుండా పడవల ద్వారా అవతలి ఒడ్డుకు చేర్చి అక్కడి నుంచి వాహనాలతో పట్టణాలకు తరలిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తాజాగా మండంలోని గంగోలు గోదావరి తీరం నుంచి అక్రమంగా తరలిస్తున్న 34 పశువులను తరలిస్తుండగా పోలీసులు దాడి చేసి పట్టుకుని స్టేషన్‌కు తరలించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

కఠిన చర్యలు తీసుకుంటాం..



పశువులను అక్రమంగా తరలిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటాం. అలవాటు పడిన పాత నేరస్తులు కొంతమంది పశువుల అక్రమ రవాణా సాగిస్తున్నారనే సమాచారం ఉంది. అటువంటి వారు తమ పద్ధతి మార్చుకోకపోతే తప్పక చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

– అశోక్‌, సీఐ, దుమ్ముగూడెం

పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి


మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌

ములకలపల్లి: పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, క్వింటాకు రూ.10 వేలు చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పత్తి చేతికొచ్చిన తరుణంలో దళారీలు రంగప్రవేశం చేశారని, కారుచౌకగా పంటను కొంటూ రైతన్నను మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శివర్గ సభ్యుడు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే.రమేశ్‌, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, వెంకటేశ్వర్లు, మాలోతు రావూజా, ఊకంటి రవికుమార్‌, గౌరి నాగేశ్వరరావు, నిమ్మల మధు, డిష్‌ రాంబాబు, దేవేందర్‌, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల కమిటీ ఎన్నిక

దమ్మపేట : పాస్టర్ల మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో మండల పాస్టర్ల సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా ఇస్రాయేలు, గౌరవ అధ్యక్షుడిగా దేవయ్య, వైస్‌ ప్రెసిడెంట్‌గా డేవిడ్‌ రాజు, సెక్రటరీగా జాన్‌బాబు, ట్రెజరర్‌గా జోయల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

కార్మికులకు పన్ను విధించడం బాధాకరం

మణుగూరు టౌన్‌: కార్మికులకు అక్టోబర్‌ నెల నుంచి వేతనంలో ఒక్కో కార్మికుడికి రూ.30 వేలు, రూ.50 వేలు ఆదాయపు పన్ను కోత విధించడం బాధాకరమని హెచ్‌ఎంఎస్‌ వైస్‌ ప్రెసిడెంట్‌ కొడిపల్లి శ్రీలత అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. సింగరేణి ఎన్నికల్లో కార్మికులకు తాము గెలిస్తే ఆదాయపన్ను రద్దు చేయిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు ఏమీ మాట్లాడట్లేదని, కేవలం ఎన్నికల్లో ఆయుధంగా మార్చారన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్యం పొందిన సంఘాల నాయకులు ట్యాక్స్‌ రద్దు మాట్లాడటం కూడా మరిచారన్నారు. ఆర్థికంగా మానసికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న కార్మికుల గురించి గెలిచిన సంఘాలు సింగరేణితో మాట్లాడి కార్మికులకు అలవెన్స్‌లపై పన్ను మినహాయింపు చర్యలు చేపట్టాలని కోరారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా వారాధి..

చంద్రుగొండ : తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడిగా వారాధి సత్యనారాయణ ఎన్నికయ్యారు. శుక్రవారం పార్టీ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా చాపలమడుగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా రామారావు, బాలు, వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధిగా శోభన్‌, కార్యదర్శిగా కిరణ్‌, ప్రచార కార్యదర్శిగా శేఖర్‌, మహిళా విభాగం అధ్యక్షురాలిగా విజయలక్ష్మిలను ఎన్నుకున్నారు.

వివాహిత అదృశ్యం

అశ్వారావుపేటరూరల్‌: వివాహిత కనిపించకుండాపోవడంతో స్థానిక పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. మండలంలోని పేరాయిగూడెం గ్రామానికి చెందిన వివాహిత, ఉదయం సమయంలో బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో భర్త ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివరామకృష్ణ తెలిపారు.

నేడు విద్యుత్‌ సరఫరా నిలిపివేత

కరకగూడెం: విద్యుత్‌ లైన్‌ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు కరకగూడెం మండలం మొత్తం విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ నరేందర్‌ రెడ్డి తెలిపారు.

చర్ల: విద్యుత్‌ సబ్‌స్టేసన్ల మరమ్మతుల నేపథ్యంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్‌శాఖ ఏఈ మోహన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని చర్ల, సత్యనారాయణపురంసబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

నర్సరీ పనుల పరిశీలన

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): మండలంలోని వివిధ పంచాయితీల్లో ఉన్న హరితహారం నర్సరీలను ఎంపీడీఓ మహాలక్ష్మి శుక్రవారం పరిశీలించారు. బ్యాగ్‌ ఫిల్లింగ్‌ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీఓ ప్రమీల పాల్గొన్నారు.

సత్రం పైనుంచి పడి వ్యక్తి మృతి

భద్రాచలంఅర్బన్‌: భద్రాచలంలోని తానీషా కల్యాణమండపం పరిధిలో శుక్రవారం సత్రం మొదటి అంతస్తు పైనుంచి పడిన వ్యక్తి భక్తులు రామకృష్ణన్‌ మృతి చెందాడు. ప్రమాదవశాత్తు ఆయన కింద పడగా, ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

పినపాక: మండలంలోని ఏడూళ్ల బయ్యారానికి చెందిన కాంగ్రెస్‌ నాయకుడు గట్ల శ్రీనివాసరెడ్డి(52) మృతి చెందారు. ఇటీవల ప్రమాదంలో ఆయన గాయపడగా వరంగల్‌లోని ప్రైవేట్‌ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. శ్రీనివాసరెడ్డికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అమరుల స్ఫూర్తితో పోరాడుదాం


మణుగూరు రూరల్‌ : మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

ములకలపల్లి: అమరవీరుల పోరాటాల స్ఫూర్తితో పోరుబాటలో పయనిద్దామని సీపీఐ(ఎంఎల్‌) మాస్‌లైన్‌ జిల్లా కార్యవర్గ సభ్యుడు నూపా భాస్కర్‌ పిలుపునిచ్చారు. మండలపరిధిలోని రాజీవ్‌నగర్‌లో తుర్సం రామ్మూర్తి అధ్యక్షతన శుక్రవారం మడకం ఎర్రన్న స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండల కమిటీ సభ్యురాలు నూపా సరోజిని, చలమప్ప, సున్నం కృష్ణ, చుక్కా వెంకన్న, ఊటుకూరు జోగానందం తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్‌ : అమరవీరుల పోరాట స్ఫూర్తితో ముందుకుసాగాలని సీపీఐ ఎంఎల్‌ మాస్‌లైన్‌ ప్రజాపంథా సబ్‌ డివిజన్‌ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్‌.మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక టీయూసీఐ కార్యాలయంలో జరిగిన అమరవీరుల సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. నాగేశ్వరరావు, బుచ్చిరాములు, వెంకటేశ్వర్లు, రాజేందర్‌, జానయ్య, అయోధ్య, ఇజ్రాయేల్‌, వెంకటేష్‌, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర

- ఎమ్మెల్యే ఆదినారాయణ


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట: రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకుని మద్దతుధర పొందాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండలంలో సుడిగాలి పర్యటన చేసి శుక్రవారం పలు కార్యక్రమాల్లో హాజరయ్యారు. ఈ మేరకు గండుగులపల్లి గ్రామంలో జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. దమ్మపేట సెయింట్‌ మేరీస్‌ ప్రైవేట్‌ పాఠశాలలో నిర్వహిస్తున్న స్పోర్ట్స్‌ మీట్‌ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మందలపల్లి ప్రకాష్‌నగర్‌ కాలనీలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్ఠాపనకు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

‘ఏకలవ్య’ ఉపాధ్యాయులపై ఆగ్రహం..

అంకంపాలెంలోని ఏకలవ్య పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే, రికార్డులను తనిఖీ చేసి, ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెస్‌లో ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, అసంతృప్తి వ్యక్తం చేశారు. పెరిగిన మెస్‌ చార్జీల మేరకు కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టిక ఆహారంను అందించాలని ఆదేశించారు. కాంగ్రెస్‌ నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సర్వే


భద్రాచలంటౌన్‌: సర్వే నిర్వహిస్తున్న సిబ్బంది


కరకగూడెంలో..

భద్రాచలంటౌన్‌: భద్రాచలం పట్టణంలో సమగ్ర ఇంటింటి సర్వే కొనసాగుతుంది. ప్రతీ ఇంటికి వివరాలతో కూడిన స్టిక్కర్లు వేసే ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఇక సర్వే బృందం సభ్యులు మరోసారి ప్రతీ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలతో పాటు ఆర్థిక, ఆదాయ, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను నిర్వహిస్తారు.

కరకగూడెం: సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో భాగంగా 16 గ్రామ పంచాయతీల్లో 35 ఎన్యుమరేటర్లు, నలుగురు సూపర్వైజర్లు, పంచాయతీల కార్యదర్శులు సర్వేలో పాల్గొని 4,133 గృహాలను, 5,309 కుటుంబాలను గుర్తించినట్లు కరకగూడెం ఎంపీడీఓ కుమార్‌ తెలిపారు. గృహాలకు సర్వే స్టిక్కర్లు అతికించి పేర్లను నమోదు చేసుకున్నామన్నారు.

ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్‌ శిబిరం



ప్రశంసాపత్రం అందజేస్తున్న సుధాకర్‌రెడ్డి

దమ్మపేట: మండలంలోని మల్లారం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులతో ఏడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్‌ శుక్రవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయిల్‌ ఫెడ్‌ జనరల్‌ మేనేజర్‌ సుధాకర్‌ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక రైతులకు వ్యవసాయంలో నూతన పద్ధతులు, సాంకేతికతపై అవగాహన కల్పించిన విద్యార్థులను అభినందించారు. ఆయిల్‌ ఫెడ్‌ డివిజనల్‌ మేనేజర్‌ బాలకృష్ణ పామాయిల్‌ విస్తీర్ణం పెంచడానికి తాము చేపడుతున్న చర్యలను వివరించారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల డీన్‌ హేమంత్‌కుమార్‌, అధికారులు డాక్టర్‌ రాంప్రసాద్‌, రెడ్డి ప్రియ, శ్రావణ్‌కుమార్‌, కోటేశ్వర్‌, రైతులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు


భద్రాచలంటౌన్‌: కేక్‌కట్‌ చేసి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు


మణుగూరు టౌన్‌: కేక్‌ కట్‌ చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, నాయకులు


దమ్మపేట: కేక్‌ కట్‌ చేస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణ

భద్రాచలంటౌన్‌: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భద్రాచలంలోని క్యాంప్‌ కార్యాలయంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్‌ కేక్‌ కట్‌ చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, రమాకాంత్‌, రాజీవ్‌, కృష్ణమూర్తి, నవాబ్‌, తిరుపతిరావు, చిట్టిబాబు, రాము, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌, రామకృష్ణ, క్రాంతి కుమార్‌ పాల్గొన్నారు.

మణుగూరు టౌన్‌: దొరల పాలనకు చరమగీతం పాడి రాష్ట్రంలో బలహీనపడుతున్న కాంగ్రెస్‌ను పీసీసీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఏకతాటిపైకి తెచ్చిన అనితర సాధ్యుడు సీఎం రేవంత్‌ రెడ్డి అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్‌కట్‌ చేశారు. మండల, పట్టణ అధ్యక్షులు పీరినాకి నవీన్‌, శివ, ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, సెక్రటరీ గట్టయ్య, సామా శ్రీనివాసరెడ్డి, గణేశ్‌రెడ్డి, తిరుమలేశ్‌, కూచిపూడిబాబు, వెంకటప్పయ్య, కొర్సా ఆనంద్‌, తరుణ్‌రెడ్డి, రహీం, సాంబశివరావు ఉన్నారు.

దమ్మపేట: మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కేకు కట్‌ చేసి మిఠాయిలను పంచారు. అనంతరం స్థానిక అయ్యప్పస్వామి ఆలయంలో సీఎం పేరున పూజలు నిర్వహించారు.

రక్తదాన శిబిరం

అశ్వాపురం: మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేసి స్వీట్లు పంచారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బట్ట మల్లయ్య చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నాయకులు గాదె కేశవరెడ్డి, బట్టా విజయగాంధీ, గాదె వెంకటరెడ్డి, బేతం రామకృష్ణ, తూము వీరరాఘవులు, బట్టా సత్యనారాయణ, పాడియం అనిల్‌, వెంకటరమణ, చెంచల రాము, వెంకటరెడ్డి, నాగరాజు, సంపత్‌, కిరణ్‌, వెంకన్న, నరేష్‌, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: కాంగ్రెస్‌ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, లక్ష్మీనగరం పార్టీ కార్యాలయం, నర్సాపురం గ్రామాల్లో కేక్‌ కట్‌ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. మాజీ జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు శ్రీనివాసరావు, వీరమాచినేని వినీల్‌, శివాజీ, వెంకటరమణ రెడ్డి, కనుబుద్ది దేవా, పూజారి సూర్యచంద్రరావు, శివరామకృష్ణ, మణేశ్వరావు, సాంబశివరావు, బాలాజీ, శేఖర్‌, శ్రీధర్‌, చంటి, హరి, రంజిత్‌, భీమరాజు, పెద్ది రాజు, రమేష్‌, సమ్మయ్య పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్‌: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, నాయకులు జూపల్లి రమేష్‌ కేక్‌ కట్‌ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్‌ సీహెచ్‌ సత్యనారాయణ, నాయకులు జూపల్లి ప్రమోద్‌, నండ్రు రమేష్‌, కర్నాటి శ్రీను, కునసోతు లింగయ్య, వేముల భారతి, మిండా హరి, నార్లపాటి రాములు పాల్గొన్నారు.

చర్ల: మండల కేంద్రంలోని కాంగ్రెస్‌ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్వరావు, బుచ్చిబాబు, సురేష్‌, పద్మ పాల్గొన్నారు.

చంద్రుగొండ : మండలకేంద్రంలో కాంగ్రెస్‌ నాయకులు కేక్‌కట్‌ చేసి పంపిణీ చేశారు. సంక శంకర్‌, ఇమ్రాన్‌, అన్వర్‌, మచ్చా కుమార్‌, మనోహర్‌, జాకీర్‌, వసీం పాల్గొన్నారు.


అశ్వాపురం: గొల్లగూడెంలో రక్తదాన శిబిరం..

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ) : మండలంలోని ఎర్రగుంట గ్రామంలో కాంగ్రెస్‌ నాయకులు కేక్‌కట్‌ చేసి పంపిణీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పర్సా వెంకట్‌, వేముల రమణ, నరేష్‌, గఫార్‌, బసవయ్య, శివ, రాము పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలకేంద్రంలోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి కేక్‌ కట్‌ చేశారు. ఈ కార్యక్రమంలో సురభి రాజేశ్‌, సొసైటీ మాజీ చైర్మన్‌ కరుటూరి కృష్ణ, మాజీ సర్పంచ్‌లు కారం సుధీర్‌, సున్నం సుధాకర్‌, మాజీ ఉపసర్పంచ్‌ శనగపాటి అంజి, గాడి తిరుపతిరెడ్డి, పాలకుర్తి రత్నభూషణం, ఖాదర్‌బాబా, శనగపాటి రవి, పాలకుర్తి సుమిత్‌, అవినాశ్‌, ఉమేశ్‌ తదితరులు పాల్గొన్నారు.


దుమ్ముగూడెంలో..


ములకలపల్లిలో..


అశ్వారావుపేటరూరల్‌: కేక్‌ తినిపిస్తున్న నాయకులు


చంద్రుగొండలో..


అన్నపురెడ్డిపల్లిలో..